జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శనివారం | 13 | జూన్ | 2026 ◆ పేజీలు : 4



## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత కమిషనర్ నరసింహ



**సత్తుపల్లి జూన్12 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సత్తుపల్లి లో గల నీలాద్రి అర్బన్ పార్క్ లో రేంజర్ ఎల్లయ్య ఆధ్వర్యంలో శుక్రవారం మొక్కల నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ నరసింహ, పట్టణ సీఐ తుమ్మలపల్లి శ్రీహరి, ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు హాజరయ్యారు. వారందరి సమక్షంలో అర్బన్ పార్కులు మొక్కలు నాటినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే తరాలకు పర్యావరణ సమతుల్యత అందించాలని దానిలో భాగంగానే మొక్కలు నాటాలని నాటటమే కాకుండా పరిరక్షించడం మన బాధ్యత అని, భావిత రాలకు వారు భవిష్యత్తు

మిగతా 2 లో...



# ఓట్ల వేటలో 'కేంద్రం' దొంగదారి ..!

- కాంగ్రెస్ బలంగా ఉన్న చోట ఓట్ల తొలగింపునకు కుట్ర...
- 30 నుంచి 35 శాతం ఓట్లను 'ఫేక్' పేరిట లేపేసే ప్లాన్...
- బీహార్, బెంగాల్ ఫార్ములాను ఇక్కడా ప్రయోగిస్తున్నారు...
- కేంద్ర దర్యాప్తు సంస్థలతో ప్రతిపక్ష ప్రభుత్వాలపై దాడి...
- పాలేరు 'బి.ఎల్.ఏ'ల శిక్షణ శిబిరంలో మంత్రి పొంగులేటి నిప్పులు...

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ప్రతిపక్ష పార్టీలను, ప్రతిపక్ష ప్రభుత్వాలను టార్గెట్ చేస్తూ ప్రజాస్వామ్య విరుద్ధమైన కుట్రలకు తెరలేపిందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దేశవ్యాప్తంగా బీజేపీపాలితా ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాల్లో అప్రజాస్వామిక పాలన సాగుతోందని మండిపడ్డారు. టీపీసీసీ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐఆర్) పై పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ల (బి.ఎల్.ఏ) అవగాహన శిక్షణ శిబిరం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయుడుపేట క్రాస్ రోడ్డులో గల పీవీ ఆర్ గార్డెన్స్ లో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి.. కేంద్ర ప్రభుత్వ వైఖరిని, బీజేపీ రాజకీయ వ్యూహాలను ఎండగడుతూ సుదీర్ఘంగా ప్రసంగించారు.

**ఎస్ ఐఆర్' ఒక పెద్ద భూతం..**

**దొంగదారి చర్య!...**

కేంద్ర ప్రభుత్వం చట్టం రూపంలో తీసుకువచ్చిన 'ఎస్ ఐఆర్' ఒక పెద్ద భూతం లాంటిదని, ఇది ముమ్మాటికీ దొంగదారి చర్యేనని మంత్రి విమర్శించారు. "కాంగ్రెస్ పార్టీ ఎక్కడైతే బలంగా ఉందో, ఎక్కడైతే మనకు ఓట్లు ఎక్కువగా ఉన్నాయో.. అక్కడ ఒక పద్ధతి ప్రకారం దాదాపు 30నుంచి 35 శాతం ఓట్లను 'ఫేక్ ఓట్లు'గా చిత్రీకరించి, వాటిని జాబితా నుంచి

మిగతా 2 లో...

## రైతులకు సంకెళ్లు వేసిన దొరలు.. మొసలి కన్నీరు కారుస్తున్నారు



- రైతుల కష్టం తెలియని వాళ్లకు.. ప్రభుత్వం ను విమర్శించే హక్కు లేదు.
- రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

**నేలకొండపల్లి, జూన్ 12 ప్రజా జ్యోతి:** రైతుల సమస్యల పై ప్రశ్నిస్తే.. సంకేళ్లు వేసిన దొరలు...నేడు రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. మండలంలోని బైరవునిపల్లి లో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయం ను శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.... రైతుల కష్టం తెలియని వాళ్లు ... రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. వారు రైతులకు సంకేళ్లు వేస్తే.. ఇందిరమ్మ ప్రభుత్వం రైతును రాజు ను చేస్తుందన్నారు. వారికి మద్దతు ధర తో పాటు బోనస్ కూడ

మిగతా 2 లో...

## కల్లూరు మున్సిపల్ కమిషనర్ గా సాయి కృష్ణారెడ్డి



**కల్లూరు, జూన్ 12 : ప్రజా జ్యోతి** కల్లూరు మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా జి సాయి కృష్ణారెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్ వార్డు కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది నూతన కమిషనర్ కు పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయ స్వాగతం పలికారు పాలనా అధికారులు ప్రజా ప్రతినిధులు కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాధ్యతలు చేపట్టిన వెంటనే కమిషనర్ సాయి కృష్ణ రెడ్డి కల్లూరు సభ కలెక్టర్ అజయ్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి మున్సిపాలిటీ అభివృద్ధి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కల్లూరు మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, రోడ్ల నిర్వహణ వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. ప్రజలకు పారదర్శకంగా వేగవంతంగా పౌర సేవలు అందించేందుకే సిబ్బందితో సమన్వయంతో పనిచేస్తానని అన్నారు.

## పోలీసు సిబ్బంది ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యం

- పోలీస్ సిబ్బందికి గుండె వైద్య పరీక్షలు
- పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** పోలీసు సిబ్బంది, కుటుంబాల ఆరోగ్యానికి పోలీస్ శాఖ ప్రాధాన్యమిస్తోందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.ఖమ్మం ఏఆర్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో హైదరాబాద్ యశోద ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో ఈసీజీ, టూడీ ఈకో వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య శిభిరాన్ని ప్రారంభించిన పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉంటేనే విధులను సక్రమంగా నిర్వహించగలుగుతారని, కుటుంబంలో ప్రశాంత ఉంటుందన్నారు. స్వీయ ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. విధినిర్వహణలో పోలీస్ సిబ్బంది ఎదుర్కొనే ఒత్తిడి కారణంగా గుండె జబ్బులు, ప్రాణాంతక సమస్యలను ముందుగానే గుర్తించి నివారించడానికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపార. ముఖ్యమైన గుండె వైద్య పరీక్షలు

మిగతా 2 లో...

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత కమిషనర్ నరసింహ

(మొదటి పేజీ తరువాయి...)

కోసం పచ్చదనాన్ని పెంచి బహుమానంగా అందించాలని అన్నారు. రాబోయే రోజుల్లో పచ్చదనం అంతరించిపోయే ప్రమాదం ఉన్నందువల్ల,ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి, సంరక్షిస్తే భవిష్యత్తులో ఆక్సిజన్ కొరత ఉండదని, ఎండ వేడిమి కూడా తగ్గుతుందని,వర్షాభావ పరిస్థితులు మెరుగుపడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## పోలీసు సిబ్బంది ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యం



(మొదటి పేజీ తరువాయి...)

ఈసీజీ,టూడీ ఈకో పరీక్షలను యశోద వంటి ప్రముఖ ఆసుపత్రుల సహకారంతో ఉచిత మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి, సిబ్బందికి ఈ ఆరోగ్య ప్రొఫైల్స్ ను అందిస్తున్నాయట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో ప్రముఖ యశోద హాస్పిటల్ గుండె వైద్య నిపుణులు భరత్ రెడ్డి, సీనియర్ మేనేజర్ వినయ్ కుమార్, ఎస్బి ఏసీపీ మహేష్, ఏ ఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, నర్సయ్య, ఆర్ఐ లు కామరాజు, శ్రీశైలం, సురేష్ సాంబశివరావు పాల్గొన్నారు.

## రైతులకు సంకెళ్లు వేసిన దొరలు.. మొసలికన్నీరు కారుస్తున్నారు.

(మొదటి పేజీ తరువాయి...)

చెల్లించిన రైతు ప్రభుత్వం తమదన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా.. ..సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ధాన్యం కొనటం వెనకా ముందైతే కేంద్ర ప్రభుత్వం, బీఆర్ఎస్ నాయకులు నానా మాటలు మాట్లాడరన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతీ గింజను కొనుగోలు చేశామన్నారు. ఈ సీజన్ లోనే 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంను కొనుగోలు చేసినట్లు తెలిపారు. ప్రజా దర్బార్ లో 11 వేల దరఖాస్తులు ఇందిరమ్మ ఇళ్ల కు దరఖాస్తులు అందాయన్నారు. రాష్ట్రంలో మొదటి విడత లో 4.50 లక్షలు ఇచ్చామన్నారు. రెండో విడత 2.50 లక్షల ఇళ్ల ఇచ్చే కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వంలోఉచిత విద్యుత్, బస్సు, సన్న బియ్యం ను పేదలకు అందిస్తుందన్నారు. అంతకు ముందు నూతనంగా నిర్మించిన కాటమయ్య దేవాలయాన్ని సందర్శించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం చైర్మన్ పోలంపల్లి నాగేశ్వరరావు దంపతులు మంత్రిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, నాయకులు కొడాలి గోవిందరావు, శాఖమూరి రమేష్, భద్రయ్య, బచ్చలకూరి నాగరాజు, పసుపులేటి శ్రీలత, గుండపనేని లక్ష్మణరావు, బోయిన వేణు, మరికంటి ఉమారాణి, గుండు సైదులు, రమేష్, గోళ్ల శ్రీనివాసరావు, గరిడేపల్లి రామారావు, యం.వెంకన్న, పాకనాటి కన్నారెడ్డి, చెరుకుపల్లి రాజేష్, కడియాల నరేష్, సీపీఐ నాయకులు మల్లేబోయిన ఉపేందర్. బాలిన కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై ని మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ నాయకులు



**చింతకాని, జూన్ 12 ప్రజాజ్యోతి :** చింతకాని ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన జి నరేష్‌ను మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సై ని కలిసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మంకెన రమేష్, చింతకాని మండల కార్యదర్శి బొడ్డు రామారావు, మాజీ వైస్ ఎంపీపీ గురుజాల హనుమంతరావు, మాజీ సొసైటీ డైరెక్టర్ వంకాయలపాటి లచ్చయ్య, పొనుగంటి రత్నాకర్, తిర్లాపురం బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గోగుల నరసింహారావు, తిర్లాపురం గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, గడ్డం శీను, చాట్ల సురేష్, మత్కేపల్లి నామవరం మాజీ సర్పంచ్ కొండ గోపి, కోమట్ల గూడెం సర్పంచ్ కొండూరు పరిశుద్ధ రావు, జమలయ్య, అయ్యారి సాయి, సామినేని అప్పారావు, కోటయ్య సొసైటీ డైరెక్టర్, బిందెల శ్రీను, కొండలు, కొదుమూరు ఉపసర్పంచ్ రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల వేటలో 'కేంద్రం' దొంగదారి...!

(మొదటి పేజీ తరువాయి...)

తొలగించేందుకు కేంద్రం పెద్ద కుట్ర చేస్తోంది. ఓటరు వయస్సులో స్వల్ప తేడాలున్నా, పేర్లలో స్పెల్లింగ్ మిస్టేక్స్ (రావుకు బదులు రెడ్డి, హుస్సేన్ బదులు శ్రీ అని పడటం) ఉన్నా.. వాటన్నింటినీ వంకగా చూపి ఓట్లను లేపేసే ప్రమాదం ఉంది. ఇప్పటికే బీహార్, వెస్ట్ బెంగాల్ లాంటి రాష్ట్రాల్లో ఈ పద్ధతిని ప్రయోగించి సక్సెస్ అయ్యారు. అదే ఫార్ములాను ఇప్పుడు తెలంగాణ లోనూ ప్రయోగించాలని చూస్తున్నారు. దీన్ని కాంగ్రెస్ సైనికులు గట్టిగా తిప్పికొట్టాలి" అని మంత్రి పిలుపునిచ్చారు.



### నిన్న ఓట్లు.. నేడు ఏకంగా సీట్లే దొంగిలిస్తున్నారు!...

రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ ఉదంతాన్ని మంత్రి పొంగులేటి ఈ సందర్భంగా ప్రస్తావించారు. "మీనాక్షి నటరాజన్ గారికి కావలసిన ఓట్ల కంటే 11 ఓట్లు ఎక్కువగా ఉన్నాయి. అయినప్పటికీ కేవలం ఒక పాత ఎఫ్ ఐఆర్ కాగితాన్ని సాకుగా చూపి, ఎన్నికల అధికారులపై తీవ్ర ఒత్తిడి తెచ్చి అక్రమంగా ఆమె నామినేషన్ ను తిరస్కరింపజేశారు. ఈ రకంగా కాంగ్రెస్ పార్టీకి దక్కాల్సిన ఒక రాజ్యసభ స్థానాన్ని వాళ్ళు దొంగిలించారు. నిన్నటి వరకు ఓట్లను దొంగిలించిన వాళ్ళు.. ఈరోజు ఏకంగా సీట్లనే దొంగిలించే దుస్థితికి కేంద్ర ప్రభుత్వం దిగజారింది" అని నిప్పులు చెరిగారు.

### సీబీఐ, ఈడీలతో బెదిరింపు రాజకీయాలు...

బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం దేశంలోని ప్రతిష్టాత్మక దర్యాప్తు సంస్థలను వేట కుక్కల్లా వాడుకుంటోందని మంత్రి తీవ్రంగా ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ చేతుల్లో ఉన్న సీబీఐ , ఈడీ , ఇన్ కమ్ టాక్స్ సంస్థలను అడ్డం పెట్టుకుని, వేరే పార్టీల తరపున గెలిచిన ప్రజాప్రతినిధులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ఆయా రాష్ట్రాల్లో ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పడిన ప్రభుత్వాలను కూల్చేందుకు కుట్రలు పన్నుతున్నారని, భారతదేశంలో ఎక్కడ బీజేపీయేతర ప్రభుత్వాలు ఉన్నా ఇదే రకమైన దుర్మార్గపు పరిపాలన సాగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ప్రతి ఓటూ కాంక్రీట్ గోడ కావాలి...

జూన్ 25 నుంచి జూలై 24 వరకు నెల రోజుల పాటు బూత్ లెవెల్ అధికారులు నిర్వహించే 'ఓట్ మ్యాపింగ్' ప్రక్రియపై కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. "ఉద్యోగాలు, చదువుల రీత్యా ఖమ్మం, హైదరాబాద్ లలో ఉండే మన వాళ్ళు అధికారులు వచ్చినప్పుడు ఊర్లో లేరనే సాకుతో ఓట్లు తొలగించే ప్రమాదం ఉంది. అధికారులు వచ్చే ముందే గ్రామంలో చాటింపు వేయించి వేరే ఊర్లలో ఉన్న మన ఓటర్లను రప్పించి ఓటు కాపాడుకోవాలి. మనకు దొంగ ఓట్లు అవసరం లేదు.. మనకున్న జనాదరణతో ప్రతి ఓటునూ ఒక కాంక్రీట్ గోడ లాగా కాపాడుకోవాలి" అని స్పష్టం చేశారు. దేశం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కాబోయే ప్రధానమంత్రి, మన నాయకుడు రాహుల్ గాంధీకి కార్యకర్తలంతా సైనికుల్లా అండగా నిలబడాలని, ఈ అక్రమ ఎస్ఐఆర్ కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్లి సమర్థవంతంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్, పీసీసీ ప్రతినిధి సుధాకర్, ఖమ్మం టౌన్ ప్రెసిడెంట్, ఏదులాపురం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, 291 బూత్ ల బి.ఎల్.ఏలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాలేరు, ఖమ్మం నియోజక వర్గాల బూత్ లెవెల్ ఏజెంట్లకు శిక్షణ

- **ముఖ్య అతిథిలుగా పాల్గొన్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
- **టి.పి.సి.సి ప్రధాన కార్యదర్శి బండి సుధాకర్**








**ఖమ్మం ప్రతినిధి జూన్12 (ప్రజా జ్యోతి )**

పాలేరు నియోజకవర్గ బూత్ లెవెల్ ఏజెంట్ల శిక్షణా తరగతులు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ గారి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరైనారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు టి పి సి సి ప్రధాన కార్యదర్శి బండి సుధాకర్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, పాలేరు నియోజకవర్గ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, ఆత్మ కమిటీ చైర్మన్ లు, బూత్ లెవెల్ ఏజెంట్లు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఈసందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఈ సమగ్ర ఓటర్ జాబిత సవరణ కార్యక్రమంలో, బూత్ లెవెల్ ఏజెంట్లు సైనికునివలె పనిచేయాలని, సీనియర్ కాంగ్రెస్ నాయకుల సహకారం తీసుకోవాలని, తద్వారా గ్రామాలలోని 18 సంవత్సరములు నిండిన ప్రతి పౌరునికి ఓటు హక్కు ఉండేలా బూత్ లెవెల్ ఏజెంట్లు పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు.అనంతరం టి పి సి సి ప్రధాన కార్యదర్శి బండి సుధాకర్ బూత్ లెవెల్ ఏజెంట్లకు అవగాహన కల్పించి శిక్షణ ఇచ్చినారు.అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంప్ కార్యాలయంలో నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి అధ్యక్షతన ఖమ్మం నియోజకవర్గ బూత్ లెవెల్ ఏజెంట్ల శిక్షణా శిబిరం నిర్వహించనైనది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ లు. ఈ కార్యక్రమంలో టి పి సి సి ప్రధాన కార్యదర్శి బండి సుధాకర్ బూత్ లెవెల్ ఏజెంట్ల కు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంత రావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్ మాజీ మేయర్ పునుకొల్లు నీరజ, ఆత్మ కమిటీ చైర్మన్ దిరిశాల చిన వెంకటేశ్వరరావు,యర్రం బాలగంగాధర్ తిలక్,కోసూరి ప్రసాద్, ఏలూరీ శ్రీనివాస్ తదితర నాయకులు, కాంగ్రెస్ నాయకుడు పాల్గొన్నారు.

# మండలానికి రూ.25.2 కోట్లతో 6 బ్రిడ్జిల మంజూరు

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ధన్యవాదాలు తెలిపిన నాయకులు



**బోనకల్, జూన్ 12 (ప్రజా జ్యోతి):** మధిర నియోజకవర్గ పరిధిలోని బోనకల్ మండల ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చొరవతో బోనకల్ మండలానికి రూ.25.2కోట్లతో 6 బ్రిడ్జిలు మంజూరయ్యాయి. కలకోట–మోటమర్రి రోడ్డు, కలకోట గ్రామం వద్ద రూ.4.2 కోట్లతో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం, కలకోట–మోటమర్రి రోడ్డు రూ.5 కోట్లతో మరో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం,రావినూతల – ప్రొద్దుటూరు రోడ్డు గార్లపాడు, ఎల్.గోవిందాపురం, ప్రొద్దుటూరు గ్రామాల వద్ద రూ.8 కోట్లతో 3 మైనర్ బ్రిడ్జిల పునర్నిర్మాణం, బోనకల్ – ఆళ్లపాడు రోడ్డులో ఆళ్లపాడు గ్రామం వద్ద రూ.8 కోట్లతో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం,ఈ బ్రిడ్జిల నిర్మాణంతో బోనకల్ మండల గ్రామాల ప్రజలకు దశాబ్దాల రవాణా కష్టాలు తీరనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరరావు, పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, రావినూతల సర్పంచ్ భూక్య బద్రునాయక్, మాజీ జెడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వర్షాకాలంలో వాగులు పొంగి రాకపోకలు స్తంభించే పరిస్థితి తొలగిపోతుందని, రైతులు, విద్యార్థులు, వ్యాపారులు సురక్షితంగా ప్రయాణించే అవకాశం కలుగుతుందన్నారు.దీనిపై బోనకల్ మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. మధిర నియోజకవర్గ అభివృద్ధికి, ముఖ్యంగా బోనకల్ మండలంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ, ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## పాఠశాల పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- శ్రామిక మహిళ ఫోరం జిల్లా నాయకురాలు సిహెచ్ సీతామహాలక్ష్మి
- ఎంపీడీవో, ఎంఈఓ ల కు వినతి పత్రం అందజేసిన పాఠశాల పారిశుద్ధ్య కార్మికులు



**బోనకల్, జూన్ 12 (ప్రజా జ్యోతి):** పాఠశాల పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని శ్రామిక మహిళ ఫోరం(ఏఐటీయూసీ) జిల్లా నాయకురాలు సిహెచ్ సీతామహాలక్ష్మి కోరారు. శుక్రవారం పాఠశాలల కార్మికులతో డిహెచ్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి యంగల ఆనందరావు అధ్యక్షతన జనరల బాడీ సమావేశం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పాఠశాల పారిశుద్ధ్య కార్మికులు రాష్ట్రంలో 50వేల పైగా పనిచేస్తున్నారన్నారు. వీరిని ప్రభుత్వాలు శ్రమ దోపిడి చేస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో పాఠశాల సర్వీస్ పర్సన్ గా గుర్తింపు ఉందన్నారు. ప్రస్తుతం ప్రజాప్రభుత్వం చెప్పే రేవంత్ రెడ్డి విద్యాశాఖను తన చేతిలో పెట్టుకొని పాఠశాల పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమాన్ని విస్మరించారన్నారు. ఉపాధీ హామీ కార్మికులకు గుర్తింపు ఉందని, పారిశుద్ధ్య కార్మికులకు మాత్రం ఏటువంటి గుర్తింపు లేదన్నారు. పాఠశాల లోపనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వం గుర్తించి కార్మికులుగా గుర్తింపు కార్డులను ఇవ్వాలన్నారు. ఉద్యోగ భద్రత, మెరుగైన వైద్య సదుపాయం, వేతనాలు వారి బ్యాంకు ఎకౌంట్ వేయడం తదితర అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని అన్నారు. వేతనాలు కమీటీ ద్వారా అందజేసే విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని కోరారు. అరకొర వేతనాలు చెల్లిస్తూ వీరి జీతాల నుంచే చీపురు, ఫినాయిల్ తదితర ఖర్చుల భారాన్ని పారిశుద్ధ్య కార్మికులపై మోపుతున్నారన్నారు. పాఠశాల పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని అన్నారు. వీరి పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని లేనియెడల రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. పై సమస్యలను పరిష్కరించాలని ఎంఈఓ, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బందికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి శిరీష, మరియమ్మ, జయమ్మ, రాములమ్మ, వరలక్షి , సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రేమ్ సాగర్, భాను ప్రసాద్‌ల పంచకట్టు శుభకార్యం

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఖమ్మం రూరల్ మండలం కస్నా తండా గ్రామానికి చెందిన గ్రామ ఉపసర్పంచ్ అవిరేని నాగరాజు – సింధు దంపతుల కుమారులు ప్రేమ్ సాగర్, భాను ప్రసాద్‌ల పంచకట్టు శుభకార్యం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై బాలురకు ఆశీర్వాదాలు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా సెప్టెట్ సభ్యులు భూక్య వీరభద్రం, జిల్లా నాయకులు మండల ప్రసాద్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు, ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి వడ్లమూడి నాగేశ్వరరావు, రఘునాథపాలెం మండల కార్యదర్శి ఎస్. నవీన్ రెడ్డి, పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు భూక్య నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కారుమంచి గురవయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు అవిరేని గురవయ్య, పార్టీ సీనియర్ సభ్యులు ఉరిబండి చంద్రయ్య, దొడ్డ భారతమ్మ, మాజీ వార్డు సభ్యుడు గోకుల నాగరాజు, అవిరేని కోటయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు ప్రేమ్ సాగర్, భాను ప్రసాద్‌లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు విద్యా, జీవిత రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. గ్రామ పెద్దలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## నూతన ఎస్సై ను మర్యాదపూర్వకంగా కలిసిన దేవాలయ కమిటీ మాజీ చైర్మన్



**చింతకాని జూన్ 12 ప్రజాజ్యోతి :** చింతకాని పోలీస్ స్టేషన్‌కు ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్సై నరేష్ ని గారిని మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ నారగని శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి, సాల్వాతో సత్కరించి నూతన బాధ్యతల్లో విజయవంతంగా ముందుకెళ్లాలని ఆకాంక్షించారు.ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువ కావాలని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. నూతన ఎస్సై కూడా ప్రజల సహకారంతో సమర్థవంతమైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## ఇంటర్ ఫలితాలలో గంగారం విద్యార్థికి స్టేట్ 2వ ర్యాంక్



**సత్తుపల్లి జూన్12(ప్రజా జ్యోతి)**పట్టణంలోని శ్రీ వాణి మహిళల జూనియర్ కళాశాలకు చెందిన గంగారం విద్యార్థి షేక్ నాగుల్ మీరా వారి కుమార్తె నసీమాకు గురువారం ప్రకటించిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బెటర్మెంట్ ఫలితాలలో 2వ ర్యాంక్ సాధించింది. ముందుగా ప్రకటించిన ఫలితాలలో 470 మార్కులకు గాను 465 మార్కులు ఎంపీసీ సంపాదించగా, బెటర్మెంట్ రాసి 468 మార్కులు సంపాదించడంతో స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించింది. ఈ విధంగా ర్యాంకు సాధించిన చదువుల తల్లిని, చరవాణి లో అభినందించారు. ఇంకా మంచిగా చదివి, సమాజానికి తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలని, అండగా నేను ఉంటానని అభయమిచ్చారు.

## కల్లూరు యువకుడికి కీలక పదవి

- సత్తుపల్లి నియోజకవర్గ ఉద్యమకారుల సంఘం ఇన్చార్జిగా మణి కిషన్



**కల్లూరు, జూన్ 12 ప్రజా జ్యోతి :** తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఇన్చార్జిగా కల్లూరు మున్సిపాలిటీకి చెందిన వలసాల మణి కిషన్ నియమితులయ్యారు. కల్లూరు లోని మణి కిషన్ నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉద్యమకారుల సంఘం ఫౌండర్ పిడమర్తి రవి నియామకం పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పిడమర్తి రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో యువకులు చేసిన కృషి విద్యార్థి దశలోనే ఉద్యమకారులు చేసిన త్యాగాలు మరువలేనివని అన్నారు. ఆస్ఫూర్తితోనే సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జిగా మణి కిషన్ ని నియమించామని తెలిపారు. అనంతరం నూతన ఇన్చార్జి వలసాల మణి కిషన్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ఫౌండర్ పిడమర్తి రవికి కృతజ్ఞతలు తెలిపారు ముమ్ముందు సంఘం కార్యక్రమాలపై ప్రత్యేక బాధ్యతగా పనిచేస్తాయని హామీ ఇచ్చారు తనకు సహకరించిన ప్రతి ఒక్కరిని పేరుపేరునా అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలో కంప్యూటర్ ప్రారంభం



**బోనకల్, జూన్ 12(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో కంప్యూటర్ ఏర్పాటు చేశారు. శుక్రవారం సాయంత్రం కంప్యూటర్ ను సర్పంచ్ కూతురు రుద్విక స్విచాన్ చేసి ప్రారంభించింది. పంచాయతీ కార్యాలయంలో కంప్యూటర్, ప్రింటర్, ఇంటర్నెట్, ఇన్వర్టర్ లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాటేపల్లి అశ్విని, ఉప సర్పంచ్ పల్లా కొండలరావు, వార్డు సభ్యులు బోయినపల్లి పున్నయ్య, కొండేటి అప్పారావు, మార్కపూడి రజిని, కార్యదర్శి మొగిలి శివశంకర్, గ్రామ పెద్దలు ఏడునూతల నరసింహారావు, సిపిఎం నాయకులు బండి శ్రీనివాసరావు, పొన్నం నాగేశ్వరరావు, మల్టీ పర్పస్ వర్కర్ బోయన సుధాకర్ పాల్గొన్నారు.

## భట్టి విక్రమార్క కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన గంటా తిరుపతమ్మ



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మరియు ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు కృషితో మొలుగుమాడు బిళ్ళల వాగు వద్ద బ్రిడ్జి నిర్మాణానికి 6 కోట్ల 40 లక్షలు.మరియు ఆర్ అండ్ బి సైడ్ డ్రైనేజీ నిర్మాణానికి ఒక కోటి రూపాయలుగ్రామ అభివృద్ధికి సుమారు 8 కోట్ల రూపాయలు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ భట్టి విక్రమార్క మల్లు మరియు మండల కాంగ్రెస్ నాయకులకు మొలుగుమడు గ్రామ ప్రజల తరఫున, గ్రామ సర్పంచ్ గంటా తిరుపతమ్మ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఆర్టీసీ డిపో మేనేజర్‌గా తడికమళ్ళ దేవరాజు బాధ్యతలు స్వీకరణ



**మధిర ప్రజా జ్యోతి** ఆర్టీసీ డిపో మేనేజర్‌గా తడికమళ్ళ దేవరాజు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అంకితభావంతో కృషి చేస్తానని తెలిపారు.డిపో అభివృద్ధికి ఉద్యోగులు, అధికారులు సమిష్టిగా సహకరించాలని కోరారు.ప్రస్తుతం మధిర డిపో రీజియన్ లో మొదటి స్థానంలో ఉందని, ఆ స్థాయిని అలాగే కొనసాగిస్తూ రాష్ట్ర స్థాయిలో కూడా డిపోకు గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రయాణికుల సంతృప్తి, సమయపాలన, భద్రతా ప్రమాణాల పెంపుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు.ఈ సందర్భంగా డిపో అధికారులు, ఉద్యోగులు నూతన డిపో మేనేజర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కు అందజేత



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ 2వ వార్డుకు చెందిన మదూరి పార్వతి కుమార్తె వనజ తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక కళ్యాణ లక్ష్మి పథకం కింద మంజూరైన రూ.1,16,000 విలువైన చెక్కును అందజేశారు.గౌరవ రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సహకారంతో మంజూరైన ఈ చెక్కును మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి చేతుల మీదుగా 2వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏనుగు మహేష్ లబ్ధిదారురాలికి అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే కళ్యాణ లక్ష్మి పథకం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో 2వ వార్డు కార్యదర్శి యాకూబ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అమ్మపాలెం లో స్వర్గీయ జలగం వెంగళరావు వర్ధంతి వేడుకలు

**వేంసూరు జూన్ 12 ప్రజాజ్యోతి**



మండలకేంద్రంలో అమ్మపాలెం గ్రామంలో స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు 27 వర్ధంతి వేడుకలు ఘనంగా చేశారు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు ఈరోజు అమ్మపాలెం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు వర్ధంతి సందర్భంగా వారికి నివాళులర్పించారు ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పుచ్చకాయల స్వామి రెడ్డి అమ్మపాలెం సర్పంచ్ పెద్ద గౌండ్ల ప్రసన్న ధర్మారావు ఉప సర్పంచ్ చెన్నారెడ్డి నాయకులు పుచ్చకాయల కాంతారెడ్డి బుడగన పోయిన బుడగన బోయిన సత్యం లోకా కృష్ణ రేసు వెంకటేశ్వరావు నందిగం రాంబాబు బెజవాడ వెంకటేశ్వరరావు బుడగనబోయిన పుల్లారావు బుడగన బోయిన వెంకటేశ్వరరావు పలువురు మహిళలు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం, అభివృద్ధే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- **రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**
- **ఇందిరమ్మ ఇళ్ల రెండవ విడత లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత**
- **ప్రతి పేద కుటుంబ సం క్షేమానికి ప్రజా ప్రభు త్వం కట్టుబడి ఉంది**
- **ఏదులాపురంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల క్రింద 76 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన మంత్రి**



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** పేదల సంక్షేమం, అభివృద్ధే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.శుక్రవారం ఏదులాపురం మున్సిపల్ పరిధిలోని రాంలీలా ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల క్రింద 76 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.అలాగే ఇందిరమ్మ ఇళ్ల రెండవ విడత లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని అర్హులైన కుటుంబాలకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించడం సంతోషంగా ఉందన్నారు. అదే విధంగా ఇందిరమ్మ ఇళ్ల రెండవ విడత లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయడం ద్వారా వారి సొంత ఇంటి కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు.గత రెండున్నర సంవత్సరాలుగా ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల మంజూరు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం వంటి పలు ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందన్నారు.సమాజంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని మంత్రి తెలిపారు. పేదల సంక్షేమాన్ని కేంద్ర బిందువుగా చేసుకుని ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ప్రజల ఆశీస్సులు, సహకారంతో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మంత్రి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఏదులాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, ఆర్ అండ్ బి ఎస్‌ఈ యాకోబు, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ వినయందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డెవలప్మెంట్ కమిటీపై అసత్య ప్రచారాలు మానుకోవాలి

- **మధిర మున్సిపాలిటీ కౌన్సిలర్ లు**

**మధిరప్రజా జ్యోతి** పట్టణ అభివృద్ధిని వేగవంతం చేయాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆలోచనల మేరకు సంవత్సరం క్రితం మధిర మున్సిపాలిటీ డెవలప్మెంట్ కమిటీ ఏర్పాటు చేయబడింది. ఈ కమిటీలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, సామాజిక వేత్తలు, ప్రజాప్రతినిధులు సభ్యులుగా ఉన్నారు.డెవలప్మెంట్ కమిటీ ఏర్పాటుకు ప్రధాన ఉద్దేశ్యం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులపై పర్యవేక్షణ చేయడం, ప్రజలకు ఉపయోగపడే సూచనలు అందించడం మాత్రమే. ఈ కమిటీకి మున్సిపాలిటీ పరిపాలనలో గానీ, మున్సిపాలిటీ నిధుల తో కానీ ఎన్నికైన కౌన్సిలర్ల అధికారాల్లో గానీ ఎటువంటి జోక్యం లేదని ప్రజల ఓట్లతో ఎన్నికైన కౌన్సిలర్లకు కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ గౌరవం ఇస్తున్నాయి. ప్రతి వార్డులో జరిగే అభివృద్ధి పనులు ఆయా కౌన్సిలర్ల సహకారంతోనే జరుగుతున్నాయి. కౌన్సిలర్ల హక్కులు, అధికారాలను తగ్గించే ఉద్దేశం ఎవరికీ లేదని స్పష్టం చేస్తున్నాం.కొంతమంది ప్రతిపక్ష నాయకులు ప్రజల్లో అపోహలు సృష్టించి, మధిరలో జరుగుతున్న అభివృద్ధిని చూసి రాజకీయంగా ఇబ్బంది పడుతూ డెవలప్మెంట్ కమిటీపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారు. వాస్తవానికి కమిటీ సభ్యులు ఎలాంటి అధికారాలు వినియోగించడం లేదు. వారు కేవలం అభివృద్ధి పనుల నాణ్యత, పురోగతిపై పర్యవేక్షణ చేస్తూ ప్రభుత్వానికి, అధికారులకు సూచనలు అందిస్తున్నారు.మధిరలో రోడ్లు, డ్రైనేజీలు, వంతెనలు, సీసీ రోడ్లు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు తీసుకువచ్చి పనులు చేపడుతున్న సమయంలో వాటిని స్వాగతించాల్సిన ప్రతిపక్షం, ప్రజల్లో అనవసర అనుమానాలు రేకెత్తించడం బాధాకరం. కేవలం ప్రజల ప్రయోజనాల కోసం, అభివృద్ధి పనులు పారదర్శకంగా మరియు నాణ్యతతో జరిగేలా చూడటమే డెవలప్మెంట్ కమిటీ పని అంతేతప్ప కౌన్సిలర్ల వ్యవస్థను నిర్వీర్యం చేయటం గాని మున్సిపాలిటీ నిధులతో గాని మున్సిపాలిటీ పనులలో కానీ డెవలప్మెంట్ కమిటీకి ఎటువంటి సంబంధమూ లేదు కేవలం రాష్ట్ర ప్రభుత్వ నిధులతో చేపడుతున్న పనులను మాత్రమే వాళ్లు పరిశీలిస్తున్నారు తప్ప మున్సిపాలిటీలో కలగజేసుకోవడం లేదని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ ఈ సమావేశంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోన ధనికుమార్ కౌన్సిలర్లు బాణావత్ వెంకటరమణ నాయక్, శ్రీపాల శెట్టి వెంకటరావు, ధారా నాగార్జున, బెజ్జం రాజు, షేక్ రషీదున్, వై.చారులత, నకరికంటి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం ఘటనపై బీజేపీ దిగజారుడు రాజకీయాలు

- **ప్రెస్ మీట్‌లో తీవ్రంగా మండిపడ్డ బిఆర్ఎస్ నాయకులు**



**చింతకాని జూన్ 12ప్రజాజ్యోతి :** ఖమ్మం లో మైనర్ బాలికపై జరిగిన దారుణమైన అత్యాచారం మరియు హత్యాయత్నం ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, దీనిని అడ్డుపెట్టుకుని బీజేపీ నాయకులు చేస్తున్న కుట్రపూరిత రాజకీయాలపై ఈరోజు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, వివిధ విభాగాల ప్రతినిధులు కలిసి ఒక ప్రెస్ మీట్ నిర్వహించారు.మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మరియు గౌరవనీయులు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ గారిని టార్గెట్ చేస్తూ, వారిపై బురద జల్లడమే ధ్యేయంగా బీజేపీ సాగిస్తున్న అసత్య ప్రచారాన్ని ఈ సందర్భంగా నాయకులు తీవ్ర స్వరంతో ఖండించారు.కేంద్ర హోం సహాయ మంత్రి కొడుకు విషయంలో మా నాయకులు ప్రశ్నించిన తీరును తట్టుకోలేకే.. ఇప్పుడు ఖమ్మం ఘటనను అడ్డుపెట్టుకుని కెటిఆర్ గారు మరియు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ పై వ్యక్తిగత కక్షతో అసత్యాలు ప్రచారం చేస్తున్నారు.ఒక ఆడపిల్లకు అన్యాయం జరిగితే నిందితుడికి కఠిన శిక్ష పడేలా చూడటం విడిచిపెట్టి, దానిని ఒక రాజకీయ అవకాశంగా మార్చుకుని పబ్బం గడుపుకోవడం బీజేపీ నేతల సంస్కారహీనతకు అద్దం పడుతోంది.మైనర్ బాలికపై పోక్సో కేసు నమోదైన విషయాన్ని కూడా రాజకీయం చేస్తూ, సమాజంలో చిచ్చు పెట్టాలని చూస్తున్నారు. ఇలాంటి నీచమైన పోకడలను తెలంగాణ సమాజం ఎప్పటికీ అంగీకరించదు.బీజేపీ నాయకులకు హెచ్చరిస్తున్నాం.. ఇప్పటికైనా మీ పిచ్చి పద్ధతులు, సామాజిక మాధ్యమాల్లో చేస్తున్న చెడు ప్రచారాలు మానుకోండి. భవిష్యత్తులో కూడా ఇలాగే సంస్కారం లేకుండా ప్రవర్తిస్తే వీధుల్లో తిరగనివ్వం, ప్రజలు మీకు తగిన బుద్ధి చెబుతారు .ఈ ప్రెస్ మీట్ లో బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నాగయ్య నారపోగు, సర్పంచ్ చాపలమడుగు వీరబాబు,మాజీ సర్పంచ్ తిరుపతి కొండాలు ,బిఆర్ఎస్ Sc సెల్ నాయకులు దర్శ బాలకృష్ణ,కొల్లి బాబు,ఐతం ఆదినారాయణ,ముప్పిడి వెంకన్న, నాదెండ్ల వెంకటేష్,పతంగుల వెంకన్న, జిల్లపల్లి అశోక్, గోపి, ఆనంద్, మధు, నాగరాజు, సురేష్, క్రాంతి కుమార్ మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు